

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 03, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# అర్హతలకు మించి...... వైద్యం..!

**- పుట్టగొడుగుల శంకర్ దాదా ఎంబిబిఎస్‌లు - చిన్న జ్వరానికి వేల రూపాయల పరీక్షలు**

**- వైద్యులకు డయాగ్నస్టిక్, మెడికల్ షాపుల నుంచి కమిషన్లు - పట్టించుకోని వైద్యాధికారులు**





***నల్గొండ జిల్లా బ్యూరో***

చిన్న జ్వరం వస్తే చాలు సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పడి ఇల్లు గుల్లవుతున్నాయి. రకరకాల మందులు వాడిన జబ్బులు తగ్గకపోగా సైడ్ ఎఫెక్ట్‌తో కొత్త జబ్బులు వస్తున్నాయి. జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించక రాసిన మందులనే మార్చి మార్చి రాస్తున్నారు. దీంతో జబ్బులు తీవ్రమై రోగి ప్రాణాల మీదికి వస్తుంది. చదివిన చదువుకు, చేసే వైద్యానికి, ప్రాక్టీస్‌కు పొంతన లేకుండా ఉంటుంది. జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధులు విజృంభించడంతో ప్రైవేట్ వైద్యుల వ్యాపారం మూడు పూలు ఆరుకాయల చందంగా మారింది. 20 రోజుల నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వందల సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యం కోసం మండల, డివిజన్, జిల్లా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. జిల్లాలో కొన్ని కేసులే ఉన్నట్లు జిల్లా వైద్యాధికా అధికారులు పేర్కొంటున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో జ్వర పీడితులు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే రోగనిర్ధారణ కోసం ఏ ఆసుపత్రికి వెళ్లిన ముందుగా రక్త పరీక్షలు చేయించుకోవాల్సిందే అంటున్నారు. డాక్టర్లు ఇదే అదునుగా ప్రైవేటు కేంద్రాల నిర్వహకులు అధిక వస్తువులకు పాల్పడుతున్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఆర్ఎంపీలు, పిఎంపి డాక్టర్లు అనవసర పరీక్షలు చేస్తున్నారు. ముఖ్య పట్టణాలతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాలలో పుట్టగొడుగుల శంకర్ దాదా ఎంబిబిఎస్ వైద్యులు పుట్టుకొస్తున్నారు. చిన్న జ్వరం వస్తే చాలు వేల రూపాయల టెస్టులను రాస్తున్నారు. టెస్టులలో, మందుల కొనుగోలులో డాక్టర్లకు కమిషన్ ఉంటుంది. అందుకే ఏ చిన్న జ్వరం వచ్చిన వైద్యులు ముందుగా వివిధ టెస్టులను రాస్తున్నారు. అర్హతలు లేని వారు ఆర్ఎంపీలు, ఎంబిబిఎస్ లు సర్టిఫికెట్లు పెడుతూ వైద్యం నిర్వహిస్తున్నారు. గ్రామాలలో, మండల కేంద్రాల్లో క్లినిక్లు, నర్సింగ్ హెూం లు అర్హతలు లేకున్నా వైద్యం చేస్తున్నారు. అర్హత లేని వైద్యులు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. శంకర్ దాదా ఎంబిబిఎస్‌ల పై కొరడా ఝులిపించాల్సిన వైద్యాధికారులు పట్టించుకో కుండా మామూళ్ల మత్తులతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై పేద ప్రజలు దోపిడికి గురవుతున్న ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా వైద్యానికి శాఖ పర్యవేక్షణ నియంత్రణ కొరబడడంతో ప్రజల జేబులకు చిల్లు పడుతోందని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధి కారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో, ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో ఫీజుల వస్తువులపై జిల్లా వ్యాప్తంగా ఏమాత్రం కట్టడి మిగతా 3లో

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బేద బుడజంగాల వారికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అన్ని కూడా లెంట్ లెవల్ వరకు పూర్తిచేసి ఇసుక అందుబాటులో లేదని చెప్పడంతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి రెండుమూడు రోజుల్లో ఇసుక వచ్చేలా చూస్తా అన్నారు. ఇప్పటి వరకు బిల్లులు పడ్డాయా అని లబ్ధిదారులను అడగగా అకౌంట్‌లలో జమ అయ్యాయి అన్ని చెప్పారు. మండల పరిధిలో ఉన్న ఇటుక బట్టీల యజమానులతో ఫోన్‌లో మాట్లాడి బెడ బుడగ జండాల వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఎమ్మెల్యే వీరేశం, ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేను వ్యక్తిగతంగా సహాయం చేస్తున్నాము. అందరికి ఇటుక ఉచితంగా ఇవ్వాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి

**40 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ**

**త్వరలో నియోజకవర్గానికి ఎస్సారెస్పీ నీళ్ల విడుదల**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన తిరుమలగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై మొదటగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నెహ్రూ కట్టిన నాగార్జునసాగర్ ఇంతవరకు చెక్కు చెదరలేదని కానీ కెసిఆర్ కట్టిన కాళేశ్వరం అప్పుడే కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వం అని తెలిపారు. మిగతా 3లో

# ఏఈఓలకు చేతినిండా పని

**ప్రారంభమైన డిజిటల్ క్రాప్ సర్వే**



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో వారం రోజుల క్రితం ప్రారంభమైన 'డిజిటల్ క్రాప్ సర్వే' క్రమంగా పట్టాలెక్కుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే చేపడుతున్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో కొంత ఆలస్యంగా మొదలైంది. సర్వే పురోగతిని వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమీక్షిస్తున్నారు. వచ్చే అక్టోబరు 25 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. గతేడాది సర్వే నిర్వహణకు ఏఈవోలు చేతులెత్తేయగా ఈ ఏడాది ఆ సమస్య తలెత్తకుండా, సజావుగా సాగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.

***ముఖ్యాంశాలు...***

సీజన్‌లో ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తమ క్లస్టర్ పరిధిలోని వాస్తవంగా సాగులో ఉన్న క్షేత్రాన్ని పరిశీలించి,ఆ వివరాలను మాత్రమే నమోదు చేయాలి.మహిళా ఏఈఓలు కనీసం1,800 ఎకరాల్లో,ఇతర ఏఈఓలు కనీసం 2వేల ఎకరాల్లో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తారు. మిగిలిన వాటికి సాధారణ క్రాప్ బుకింగ్ పద్ధతిలో చేస్తారు. నమోదు మొత్తాన్ని మొబైల్ యాప్ ద్వారా పూర్తి చేస్తారు.సర్వేలో వరి రకాల వివరాలు పేర్కొనటం తప్పనిసరి. ధాన్యం సేకరణ కోసం ఇది ఉపయోగపడుతుంది.స్వల్పకాలిక పంటలైన మినుము, పెసర,మొక్కజొన్న వంటి వాటిని ముందుగా నమోదు చేయాలి. పట్టాదారు పాసుపుస్తకం లేని, పోడు,దేవాదాయ భూముల్లో సాగు చేసే పంటలను రైతు పేరు, ఆధార్,చరవాణి నెంబరు మొదలైన వివరాల సాయంతో నమోదు చేస్తారు.రైతు సమాచారం క్రాప్ బుకింగ్ 90శాతం పూర్తి కాగానే రైతులకు సంక్షిప్త సమాచారం ద్వారా వివరాలు పంపిస్తారు.రైతు వివరాలు ప్రతి




గ్రామ పంచాయతీలో ప్రదర్శించాలి. నమోదులో తప్పులు దొర్లితే సరిచేయమంటూ రైతు దరఖాస్తు ఇవ్వాలి.ఏఈఓ మూడు రోజుల్లో సరిచేసి తుది జాబితా ప్రదర్శించాలి.ఎందుకీ సర్వే? దేశంలో ఏ పంట దిగుబడి ఎంత వస్తుందనే అంచనా. దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతు ధరల నిర్ణయం.ప్రకృతి వైపరీత్యాల సమయంలో కచ్చితత్వంతో నష్ట నిర్ధారణ. చీడపీడల ఉనికి,తగిన విధంగా రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు సంసిద్ధత. వ్యవసాయ పురోగతి అంచనాకు దోహదపడుతుంది.'జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే ముమ్మరంగా సాగుతోంది.తప్పుగా నమోదైన వివరాలు సరిచేసేందుకు అవకాశం ఉంది.ఏఈఓలకు రైతులు సహకరించాలి. కొన్ని ఏఈఓ క్లస్టర్ పరిధిలో5 వేల ఎకరాలకు పైగా ఉన్నాయి.4,5 గ్రామపంచాయతీలు ఓకే కస్టర్లో ఉన్న5 వేల ఎగరాలకు పరిమితం చేయాలి.కొంతమంది ఏఈఓలకు పని భారం పెరిగి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.ప్రభుత్వం ఒక క్లస్టర్‌కు 5 వేల ఎకరాలు పరిమితం చేసి జిల్లాలో సుమారు 63 మిగిలిన కాళీ పోస్టులను భర్తీ చేయాలని ఏఈఓ లు కోరుతున్నారు.ఈ ఖాళీలను భర్తీ చేస్తే పని భారం తగ్గుతుందని వారు భావిస్తున్నారు. ఏఈఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,ఎన్. సత్యనారాయణ.

# ఆదర్శ పాఠశాల హెచ్చిటి ఉద్యోగుల పెన్ డౌన్



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హెచ్చిటి బోధన సిబ్బంది పెన్‌డౌన్ ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లలో (గంటల ప్రాతిపదికన టీచర్లు)గా పనిచేస్తున్న హెచ్చిటి సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేక మా కుటుంబాలను పోషించడం, జీవించడం కష్టంగా మారింది.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో పెండింగ్ జీతాలను విడుదల చేసి ప్రతి నెల వచ్చే విధంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ హెచ్చిటి ఉద్యోగులు పెన్ డౌన్ చేసి ధర్నా నిర్వహించారు. నాలుగు నెలల జీతాలు వచ్చేవరకు మా ధర్నా కొనసాగుతుందని అన్నారు. నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీషకి పెన్‌డౌన్ చేస్తున్నట్లు హెచ్చిటి సిబ్బంది కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో హెచ్చిటి సిబ్బంది రఘు, విజయవాణి, పరమేశ్వరి, మధులత, పరమేష్, శేఖర్, శ్రావణ్ కుమార్, కొండల్, రాం కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ఉత్సాహ పరిచిన కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో జరుగుతున్న మండల స్థాయి పాఠశాలల ఫెడరేషన్ ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని సూచించారు. క్రీడల్లో బాగా రాణించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. కలెక్టర్ అంట ఎంఈఓ సలీం షరీఫ్ పాఠశాల ఉపాధ్యాయులు, మండల స్థాయి ఉపాధ్యాయులు, పీడీలు పాల్గొన్నారు.

***100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన***



కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ పరిశీలించారు. పనులను నాణ్యతతో చేస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

# పెన్‌పహాడ్ ఎంపీఓగా బీసు రాజేశ్వర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండల అభివృద్ధి కార్యాలయంలో నూతన ఎంపీఓగా బీసు రాజేశ్వర్ మంగళవారం విధి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆత్మకూరు ఎస్ మండలం నుంచి బదిలీపై పెన్ పహాడ్‌కు వచ్చారు. గత ఏడాదిగా మండలంలో ఖాళీగా ఉన్న ఈ పోస్టు రాజేశ్వర్ రాకతో భర్తీ అయింది.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుతో పాటు, కుట్టు మిషన్లు అందచేసిన పూర్వ విద్యార్థి, రిటైర్డ్ లెక్చరర్ వద్దేపల్లి లక్ష్మీనర్సయ్య అభినందన సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పుస్తకాలతో విజ్ఞానాన్ని సంపాదించవచ్చని వివరించారు. క్రమశిక్షణకు మారుపేరైన లక్ష్మీనర్సయ్య తన దాతృత్వంతో గ్రంథాలయము ఏర్పాటు చేయడంతో పాటు, కుట్టుమిషన్లను అందజేయడం అభినందనీయమన్నారు. దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపక బృందమునకు అభినందనలు తెలిపారు. అనంతరం దాత, సన్మాన గ్రహీత లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ సుమారు 5 లక్షల రూపాయలతో గ్రంథాలయమునకు సంబంధించిన పుస్తకాలను చాలా శ్రమపడి తెచ్చినట్లు, వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఇచ్చిన కుట్టు మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు విజ్ఞానం కంటే ముందు నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. నైతిక విలువల పెంపుకై ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై మంచిగా చదువుకొని పేరు తేవాలని కోరారు. తరచూ గైర్హాజరవుతూ చదువులో వెనుకబడిపోవడాని మానసిక పేదరికం అంటారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందించే విద్యతోపాటు, విజ్ఞానాన్ని అందించే పలు పుస్తకాలను పఠించాలన్నారు. లక్ష్మీనర్సయ్య కుమారుడు నవీన్ ఈ సందర్భంగా పాఠశాలకు రెండు కంప్యూటర్లను బహుకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇన్‌చార్జ్ ఎంఈఓ టి.గోపాల్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లతో పాటు, అఖిలపక్ష నాయకులు, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, లక్ష్మీనర్సయ్య, కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం సమయంలో డీజేలకు అనుమతి లేదు

**ఎస్ఐ మధు**

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల ప్రజలకి విఘ్నవినాయకుని నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదు ఒకవేళ డీజేలు పెడితే డీజేను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. అలాగే నిమజ్జన సమయంలో నియమ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలతో నవరాత్రుల వినాయక నిమజ్జనంను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని మనవి.




## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన చిక్కుడు రాములు, కూతురు స్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంత సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించి.బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, ఐలయ్య సౌజన్యంతో ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పేద ప్రజలకు చేయూతను అందించడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమగాని బాలనర్సయ్య, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య,మునిగడప కనకయ్య,చెట్కూరి గౌరయ్య, గంధమల్ల యదేందర్,శాగ నవీన్, గుంటి భగవంతు, కరుణాకర్, భవానంద రెడ్డి, కొండపాక మధు, నంగునూరు మని గౌడ్, సార్ల రాములు, గుజ్జుక ఉపేందర్, నంగునూరి శివ గౌడ్, పల్లెపాటి ప్రవీణ్, చింతల రాము, చిక్కుడు కరుణాకర్, తిరుపతి, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల, ప్రాథమిక పాఠశాల రావిగూడెం, కస్తూర్బా గాంధీ విద్యాలయం మునుగోడు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు సిబ్బందికి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, ఉన్నత పాఠశాలలో ఎల్ఐపి కార్యక్రమాలు ఫలవంతంగా కొనసాగించాలని సంబంధిత రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి వారి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు. వాళ్ళు చెప్పిన సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు.అదే విధంగా ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ తరగతులు ఐఎఫ్ పి ప్యానల్ ద్వారా విద్యార్థులు తొందరగా అర్థం చేసుకుంటారని తగిన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పలివెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు, రావి గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లం మోహన్ కస్తూరిబా గాంధీ విద్యాలయం ఎస్ఓ పుష్పలతలు ఉన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వెళ్లిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అక్కడ నుండి నేరుగా హెలికాప్టర్లో కోదాడకు రాగా వెళ్ళిపోయాడు వద్ద మంత్రికి పిసిసి నెంబర్ చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగ వీటి రామారావు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబుతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి సిబిఐని రాకుండా చేసిన కెసిఆర్ ఇప్పుడు అదే సిబిఐ విచారణను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నియోజకవర్గానికి త్వరలో ఎస్సారెస్పీ నీళ్లు అందుతాయని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన క్యాబినేట్‌లో మండలంలోని ఎనిమిది గ్రామాలకు దేవాదుల నీళ్లు రాక కోసం ఒక వెయ్యి ఒక్క కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని అందుకు జీవో విడుదల చేశారని అన్నారు. పాత కొత్త తేడా లేకుండా అందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తానని ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు తెలిసేలా కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నేటితో యుద్ధం ప్రకటించాలని కోరారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, రాష్ట్ర నాయకులు అభిషేక్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్‌రెడ్డి, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు వీరేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, శాగంటి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈసి ఆదేశానుసారం తుది ఓటర్ జాబితా విడుదల

## ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం మునుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తుది ఓటర్ల జాబితాను ప్రకటించనైనదని ఎంపీడీవో గంగుల యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్యాలయం నందు నోటీస్ బోర్డులలో మునుగోడు మరియు మునుగోడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నందు తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ వివరాలు ప్రచురించినామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పి.రాజశేఖర్ రెడ్డి, ఏంసిఓలు శరత్, స్టాలిన్, సిబ్బంది యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్ర చేస్తున్నది అని బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి అన్నారు.తెలంగాణ జాతిపిత,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిపై సీబీఐ విచారణకు ఆదేశించడం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర అని ఆయన తెలిపారు.సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే అని ఆయన తెలిపారు.దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్ళు చేస్తున్న కుట్రనే అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదు అని ఆయన అన్నారు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం అని తెలిపారు.కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు అని ఆయన తెలిపారు.కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అని ఆయన అన్నారు.తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆయన హెచ్చరించారు.కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుంది అని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం .చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి. రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని .విద్య సాగర్ రావు,ఉపాధ్యక్షుడు ఎల్లంకి. అశోక్, మహిళా విభాగం అధ్యక్షురాలు పున్రెడ్డి .సుమతి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జయిని .నర్సింహా రావు,రైతు విభాగం అధ్యక్షులు మర్రు. రామారావు,యస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ .కొండల్ నాయక్,విద్యార్ధి విభాగం అధ్యక్షులు ఆరెకంటి .మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్మిక అధ్యక్షులు జిట్ట. జగదీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రఘురాం రావు,సిమర్ల. శ్రీను యాదవ్,ఉలుపాల. పురుషోత్తం రెడ్డి, తిరుమణి పాపయ్య,కాయితి .బచ్చిరెడ్డి,వందనపు. ఆంజనేయులు,నల్ల శంకర్, తంగేళ్ల శ్రీనివాస్,జక్కుల .వెంకటయ్య,నాదిరి. శ్రీశైలం,దండేటికార్. ప్రసాద్, రమావత్ మాంత్య నాయక్,శివర్ల. పర్వతాలు,దాసరి తిరుపతయ్య,శివర్ల రాములు, మర్రు శ్రీనివాసరావు,బాదేపల్లి నీరంజన్,గంటెల ఆంజనేయులు,ఉడుత శంకర్, ఆరెకంటి రాధాకృష్ణ,శంకర్ నాయక్,ఆరెకంటి .జంగయ్య,దాసరి ముత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# అర్హతలకు మించి...... వైద్యం..!

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా పోయిందని ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లాలో రక్త పరీక్షల నిర్వహకులే ఇష్టానుసారంగా ధరలను నిర్ధారిస్తున్నారని వాస్తవంగా టైఫాయిడ్, మలేరియా, రక్త పరీక్షలను వైద్యుల సిఫారసు మేరకు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించకపోవడంతో రోగులు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లో రక్త పరీక్షలు చేయించుకుంటున్నారు. ఆ ల్యాబ్‌లో రూ.1200 నుంచి రూ.1800 వందల వరకు వసూలు చేస్తున్నట్లు జరపీడు తొలి పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నల్లగిన్నెల శోభారాణి మృతి బాధాకరం

## - కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం విరాట్ నగర్ కాలనీ చెందిన నల్లగిన్నెల శోభారాణి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. విరాట్‌నగర్ కాలనీలో ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ సర్పంచ్ దార్ల విశ్వనాథం, విఠల్ చారి, రవి, దార్ల శేఖర్, సువర్ణం, రమేష్, బ్రహ్మం, శ్రీను, శ్రీను యాదవ్ తదితరులున్నారు.

# కాలేశ్వరం పై కాంగ్రెస్ కుట్ర

చండూర్, మేజర్‌న్యూస్ : కాలేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంరైతాంగానికి సరిపడయూరియాను అందించలేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మునుగోడుమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారంచండూరు మున్సిపల్ కేంద్రంలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసనగా నల్ల భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, రైతన్న ముఖంలో సంతోషాన్ని నింపిన కెసిఆర్ పై కాలేశ్వరం కమిషన్ విచారణ పేరిట తప్పుడు నోటీసులు పంపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు త్వరలోనే తగిన గుణపాఠం తెలంగాణ ప్రజలుచెప్తారని ఆయన అన్నారు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి, త్రాగునీటికి సాగునీరు లేక తెలంగాణ ప్రజలు వలసలకు వెళ్లారని, ఇప్పటికి తెలంగాణ ప్రజలు మర్చిపోలేక ఉన్నారని, రైతుల సమస్యకు పూర్తి పరిష్కారమని ఆలోచన చేసి కాలేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని, కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నో లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని ఈ ఘనత కేసీఆర్‌కి దక్కిందన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాలేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి- కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇది కెసిఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని... తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి కాలేశ్వరాన్ని ఎండబెట్టి ప్రయత్నంలో భాగంగా జరుగుతున్న కుట్ర అని ఆయన అన్నారు. సిబిఐకి కాలేశ్వరం అప్పుజప్పడమంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నిన్నటిదాకా వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరంపై సిబిఐకి ఇచ్చినఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు కేసులు బి ఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏన్ని పోరాటాలైన త్యాగాలైనా చేస్తామని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, చండూర్ మున్సిపల్ మాజీచైర్మన్ తోకల చంద్రకళ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మర బోయిన బోయిన వెంకన్న. పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, అన్నెపర్తి శేఖర్, బొడ్డు సతీష్ గౌడ్,కోడి వెంకన్న, పెద్దగోని వెంకన్న, ఉజిని అనిల్ రావు, తేలుకుంట చంద్రశేఖర్, జానయ్య పెండ్యాల గీత, సగెపు సువర్ణ, పగిళ్ల సతీష్, కురు పాటి సుదర్శన్, ఇర్గి గురునాథం,బిఆర్ఎస్ అన్ని మండలాల అధ్యక్షులు, బిఆర్ ఎస్ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్‌నవరాత్రి ఉత్సవాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని సర్వారం గ్రామంలో రామాలయం ఎదురుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకలు మంగళవారం ఏడవరోజు కొనసాగాయి. గ్రామానికి చెందిన కర్నె సైదిరెడ్డి భారతమ్మ దంపతులు వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



**మునుగోడు :** గణపతి కృపతో ప్రతి ఇళ్లలో సుఖ శాంతులు నిండాలనీ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు కంచర్ల సందీప్ ఆకాక్షించారు. మునుగోడు పట్టణంలోనీ 2వ వార్డ్ లో ఐకాన్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపము కమిటీ సభ్యులు సోమవారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న గణేష్ నవరాత్రులలో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుంటుకోవడం హర్షణీయమన్నారు. ప్రతి రోజూ గణపతి భక్తులకు, గ్రామ ప్రజలకు, నిర్వాహకులు ఆహారాన్ని ఐకాన్ స్టార్స్ యూత్ సమృద్ధిగా వడ్డించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు యాట గణేష్, యాట మధు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



ఘనంగా జరుపుకుంటున్నారు.మునుగోడు మండల కేంద్రంలో 1 వార్డులో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, గోలి మారయ్య, పెరుమాళ్ళ యాదగిరి, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్, గాలి జీవన్, బసనగర రాము, ముచ్చపోతుల పవన్, చింతపల్లి వంశీ, విఘ్నేశ్వర కమిటీ సభ్యులు, కాలని వాసులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** అన్నదాన బాగ్యం పూర్వజన్మ సుకృతం పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో నేతాజీ యూత్ అసోసియేషన్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఆద్మాత్మికత కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ వార్డు కౌన్సిలర్లు సందగళ్ళ విజయ- సతీష్, గోపనగోని లక్ష్మణ్, కాంగ్రెస్ పట్టణ మండల కమిటి అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, యూత్ నిర్వహకులు తదితరులు పాల్గోన్నారు.



**నేరేడుచర్ల ః** మున్సిపాలిటి పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్యగూడెంలో గణేష్



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో గ్రామానికి చెందిన కొప్పు శ్రీను రూ. 27,500 లకు పాటపాడి లడ్డూను కైవసం చేసుకోవడం జరిగింది. లడ్డూను దక్కించుకున్న శ్రీనును పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి




చండూర్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రియతమ నేత వైఎస్ ఆశయాలను సాధించాలని వారి సేవలను గుర్తుచేసుకోవడం జరిగింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వారి ఆశయాలను సాదిద్దాం అని తెలిజేశారు కార్యక్రమంలో చండూరు మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీ కోఆర్డినేటర్ గంట సత్యం,మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, పన్నాల లింగయ్య,రామ్మూర్తి,గండూరి జనార్ధన్,బూతరాజు దశరథ, సంకోజ్ బ్రహ్మం,నల్ల క్రిష్ణయ్య, కర్నాటి శ్రీనివాస్,ఇరిగీ రాజు,సంకోజు రవి, మారగోని శివ ,మల్లేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో డా:వై



ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముకుందా పురం గ్రామస్థులు , వై యస్ ఆర్ అభిమానులు,పందిరి నాగిరెడ్డి , బోళ్ళ వెంకట రెడ్డి, రణబోతు అప్పిరెడ్డి లు వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి వై యస్ ఆర్ అని వారు ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ,అన్ని వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల సీఈవో యస్‌యస్ రావు,గ్రామస్తులు, లక్ష్మయ్య,సరికొండ నాగరాజు, సుందర్ రెడ్డి, రవి,ఉపేందర్, నవీన్,బ్రహ్మం, సుధాకర్ రెడ్డి,సైదులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండల కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణంలోఉన్న దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ యడుగురి సందింటి రాజశేఖర్ రెడ్డి (వైయస్సార్) విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి 16వ వర్ధంతిని ఘనంగా నివాళులు అర్పించారు. మునగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము ఈదారావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు జానకి రెడ్డి, చింతకాయల నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీను, గంధం సైదులు,కాసర్ల వెంకట్, గుండు నాగేశ్వరరావు, పసుపులేటి గోపి, మండవ శ్రీను (గాలి మిషన్), తంగెళ్ళ గోవిందు, సుంకరి వెంకన్న, అమర గాని కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో సంక్షేమ శ్రామికుడు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః సంక్షేమ పతకాలు అంటే గుర్తుకోచ్చేది, బడుగు బలహీన వర్గాలకు గూడునిచ్చి (ఇందిరమ్మ ఇల్లు), పింఛను తో వారి ఆకలి తీర్చారు. ఆరోగ్య శ్రీతో ఎందరికో పునర్జన్మ అందిచారని చౌటుప్పల కాంగ్రెస్ పురపాలక, మండల కమిటీల అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్ తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు భవనంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సుర్వి నర్సింహ, బోయ దేవేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖయ్యూం, కార్యవర్గ సభ్యులు నల్ల నర్సింహ, ఎఎంసి కమిటి డైరక్టర్ మహ్మద్ గౌస్ ఖాన్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, ఐఎన్‌టియుసి పట్టణ కమిటి అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఊదరి యాదయ్య, నిమ్మల ప్రభాకర్,బుచ్చి రాములు తదితరులు పాల్గోన్నారు.

# భాజపా రాష్ట్ర అధ్యక్షునికి ఘనంగా స్వాగతం పలికిన భాజపా శ్రేణులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః నిజాం అండతో చెలరేగిన రజాకారులు సృష్టించిన మారనహోమానకి ఒక సజీవ సాక్షం నల్లగోండ జిల్లాలోని గుండ్రాంపల్లి గ్రామం. పర్యటన లొ భాగంగా భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రారావు చౌటుప్పల్ మీదిగా వెళ్తుండగా భాజపా పురపాలక కమిటి అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షునికి వీర తిలకం దిద్ది మహిళలతో కలిసి స్వాగతించారు. పట్టణ పరిధి లింగొజిగూడెం 3వ వార్డు కార్యకర్తలతొ రామాచంద్రరావు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రజాకారుల నాయకుడు కాసిం రజ్వి తన అనుచరులతో మహిళలపై అత్యాచారలకు లెక్కలేదు. తన ఆగడాలకు అడ్డుగా వచ్చేవారిని నిర్ధాక్ష్యన్యంగా నరికి చంపి గుండ్రాంపల్లి గ్రామంలో గల బావిలో పడవేసారని తెలిపారు. సెప్టెంబర్ 17 1948లో తెలంగాణ చరిత్రలో ఒక చిరస్మరనీయ రోజని అన్నారు. నిజా పాలన నుంచి సర్ధార్ వల్లాబాయి పటేల్ అండతో విముక్తి పోంది హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో భాగమైన రోజన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామాచంద్రరావు గుండ్రాంపల్లి గ్రామాన్ని సందర్శించే క్రమంలో వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపే కార్యక్రమంలో బయలుదేరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, మాజీ జిల్లా కమిటి ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, దోనూరి వీరా రెడ్డి రమణగోని దీపిక ముత్యాల భూపాల్ రెడ్డి , బత్తుల జంగయ్య, ఉడుగు యాదయ్య , ఉడుగు వెంకటేశం, కడారి ఐలయ్య, వనం ధనంజయ, ఉదరి రంగయ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్, ప్రధాన కార్యదర్శులు బుడ్డ సురేష్ , తోకల సాయి, నల్ల శివ ప్రసాద్, అమృతం దశరథ, పర్నే గాయత్రి, ఉదరి శారద, బత్తిని విజయలక్ష్మి, శేఖర్ రెడ్డి, మల్లేశం, 28,29 బూత్‌అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జనసే పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదిగేలా పవన్‌కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వాసునాయుడు,కొమ్మరాజు శ్రీను, నాగచారి, సాయిచరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసూఫ్, మహేష్,ప్రతాప్,వంశీ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలొ పట్టణ పరిధి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అభిమాన సంఘం నాయకులు ఆముదాల పరమేష్, 20 వేల చెక్కును పాఠశాల ప్రధానోపాద్యాయురాలు బి భార్గవికి అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభానికి మండల విద్యాదికారి ఎలికట్టే గురువారావు పాల్గొని ప్రారంభించారు. పోటీలో గెలుపోందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాద్యాయురాలు బి భార్గ, సాహితి వేత్త బడుగు శ్రీరాములు చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఉత్తమ క్రీడాకారులకు 1000 రూ॥ల నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో నందకిషోర్, పర్నే శివారెడ్డి, తోర్పునూరి లింగస్వామి మర్ల శ్రీశైలం రేహన్, పాశం శ్రీకాంత్, జక్కల మహేష్, సాయిప్రకాశ్, పిడి లింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పసట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్ మాట్లాడుతూ రాజీవ్‌ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలు వైయస్‌ఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించారని గుర్తు చేశారు. మహానేతను కోల్పోడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఒట్టే సంతోష్‌కుమార్,జింకల ప్రభాకర్, గోదాసు ఫృథ్వీ రాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, జెల్లా వెంకటేశం, లింగం, మొహమ్మద్ అక్రమ్, అప్పం లక్ష్మీనారాయణ, కోట సుధాకర్, కొత్తపల్లి అబ్రహంకుమార్,గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, గోదాసు శ్రీనను, లవణం సాయి, మహమ్మద్ రిజ్వాన్, ఉపేందర్, విష్ణు, అంజయ్య, జమాలుద్దీన్, రుద్రాల శంకరయ్య పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ టౌన్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్



రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, కాంగ్రె పార్టీ ముఖ్య నాయకులు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చెరగాని ముద్ర వేసుకున్న సిఎం రాజశేఖర్‌రెడ్డి అని, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత వైయస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్ర మంలో దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, ఎం.డి అజీజ్‌పాషా,గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, సుబ్బరాజు, మన్సూర్‌అలీ, బొడ్డు గోవిందరావు, చిన్నం శ్రీను పాల్గొన్నారు.

**నందికొండ :** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డా,, వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసి అభివృద్ధి పథకాలకు నాంది పలికిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి పోతారని, రైతులకు అండగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన అందించిన పథకాలు రైతులకు అండగా ఉచిత విద్యుత్, పంటల రుణమాఫీ, జలయజ్ఞం ద్వారా నీటిపారుదల అభివృద్ధి, ఫీజు రీయంబర్స్మెంట్, వైద్యం, ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ లు, మహిళా సంక్షేమ పథకాలు, పరిశ్రమల అభివృద్ధికి పునాది తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు, ఎర్రబోయిన సురేష్, విజయ్, బద్రి,రమావత్ బాలాజీ నాయక్, పిల్లి పాక రమణ, శివ నాయక్, ఎర్రబోయిన రాజు, సపావత్ కార్తీక్, రాయపూడి విజయ్, సత్యాల వెంకటేష్, కారంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** రైతు సంక్షేమానికి మార్గదర్శిగా ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం,రైతులకు ఉచిత రుణమాఫీ పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న, పాలకూరి యాదయ్య, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్.అప్పారావ్, రామ్ రెడ్డి,బొల్లం మహేష్, మదగోని రుషి గౌడ్, మహేష్, సాయి, చారి,నిఖిల్ పాల్గొన్నారు.



**కోదాడ :** స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీలా టవర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పిసిసి నెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లాగ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య మంత్రిగా వైఎస్‌ఆర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, రావెల కృష్ణారావు లైటింగ్ ప్రసాద్ దావల్, ముస్తఫా, శ్రీనివాస్ యాదవ్, పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : క్రీడలు వ్యక్తిగత వికాసంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తాహాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వారు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈరోజు వరకు అండర్ 14, 17 విభాగాలలో క్రీడలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు గెలుపోటములు సహజమని క్రీడలను స్పోర్టుగా తీసుకోవాలని వారికి శుభాకాంక్షలు. మాజీ జెడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు తన సొంత ఖర్చులతో 210 మందికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పందుల పాండు గౌడ్, రాజపేట తండా మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, మాజీ మోడల్ స్కూల్ ఛైర్మెన్ కృష్ణ, జావెద్, మాదగోని లింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిజికల్ డైరెక్టర్ వేదావతి, ఉపాధ్యాయులు మాస బాలరాజు, జంగయ్య, హనుమంత్, కృష్ణారెడ్డి, వాసుదేవరావు, నీలిమా, అన్ని పాఠశాలల పి, డిలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 167 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

# రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ అప్రోచ్ రోడ్డు శంకుస్థాపన



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని సీతారామపురం గుట్టలో 250 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారి నుండి స్కూల్ వరకు రూపాయలు 10 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఎం ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యం రోడ్డు రవాణా లాంటి అన్ని రంగాలలో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలను దేశంలోనే 1-2 స్థానాలలో నిలబెట్టేందుకు నా యొక్క శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం పరిధిలో విద్యాభివృద్ధికి అత్యధికంగా నిధులు మంజూరు చేయటంతో పాటు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా తెలిపారు విద్య అనేది డబ్బున్న వాళ్లకు కాదు పేదవాళ్లకు సైతం కార్పొరేట్ విద్య అందించాలనిఆ ఉద్దేశంతోనే కృషి చేస్తున్నట్లు గా తెలిపారు విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్యను అందించాలని నూతన భవనాలు శంకుస్థాపన చేయటంతో పాటు నిర్మించిన భవనాలను ప్రారంభించినట్లు గా ఆయన తెలిపారు ఐటీ కాలేజీలు నూతనంగా నవోదయ స్కూల్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర మంత్రిగా బిజీగా ఉన్నప్పటికీ రెండు నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అధికారులతో ప్రణాళికలు తయారు చేస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన అన్నారు 10 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను త్వర తగిన నాణ్యవంతంగా మూడు నెలలలో పూర్తిచేయాలని కాంట్రాక్టుకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ ఎంపీపీలు బజ్జూరు వెంకటరెడ్డి బొలిశెట్టి నాగేంద్రబాబు బండ్లకోటయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేత వెంకటేశ్వర్లు పెండ్రాతి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాది ప్రజా ప్రతినిధులు జిల్లా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ దొంగల అరెస్టు

## వివరాలు వెల్లడించిన కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లు దొంగతనం చేసే దొంగలను మునగాల పోలీసులు పట్టుకున్నారు. ఆ కే సుఖసం సంబంధించి వివరాలను మంగళవారం కోదాడ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. 2025 మార్చి నెల, మే నెలలో మునగాల గ్రామ పరిధిలోని నాగార్జునసాగర్ కెనాల్ పై లిఫ్టుల కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుండి కాపర్ వైర్ దొంగతనం చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు రైతులు మునగాల స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా ఉండాలి నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నిరంతరం ఎన్ఎస్పీ కెనాల్ పై పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో ఉండగా మంగళవారం ఉదయం నమ్మదగిన సమాచారంపై బరాఖతగూడెం వద్ద నాగార్జునసాగర్ కెనాల్ పై అనుమానాస్పదంగా వ్యక్తులు ఉన్నారని సమాచారం రాగా మునగాల ఎస్సై తన టీం తో కలిసి అక్కడికి వెళ్లి అక్కడ అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పాలకుర్తి వెంకటరామయ్య, గుంటకళ్ళ కాజేశ్వరరావు,బోయపాటి అశోక్ కుమార్ దేవరకొండ ఇషాంక్ లు పట్టు పడ్డారని, పరారీలో ఉన్న బలిగా శ్రీకాంత్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. పట్టుబడ్డవారిని విచారించగా మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో ఎన్ఎస్పీ కెనాల్ పై ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని, వీరు నుండి 2 లక్షల 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు వెంకటరామయ్య గతంలో కాపర్ వైర్ దొంగతనాలు చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడని, దొంగతనం చేసిన కాపర్ వైర్ ను ఒంగోలు,నెల్లూరు తిరుపతి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు ఫ్యాక్టరీ ఏజెంట్లకు కిలో రూ.400 చొప్పున అమ్ముతున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేయబడిన నిందితులు అందరూ స్నేహితులేనని అంతా చెడు తిరుగుళ్ళు, దుర్వ్యసనాలుకు బానిస అయ్యి నేరాలకు పాల్పడుతున్నట్టు తెలిపారు., సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో పాలపర్తి వెంకట్రామయ్య కి గతం లో కాపర్ వైర్ లు దొంగతనం చేసి అమ్ముకునే చరిత్ర ఉన్న నేపథ్యంలో వీరంతా కలసి ఒంగోల్ సిటి నందు సెల్ఫ్ డ్రైవ్ పేరుతో గుర్తు తెలియని కార్ లను కిరాయికి తీసుకుని వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడ్డారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి అర్ధరాత్రి వేళ ట్రాన్స్ఫార్మర్ టాప్ పైకి లేపి దానిలో గల కాపర్ వైర్ ను దొంగతనం చేసి ఒంగోల్, నెల్లూర్, తిరుపతి ఏరియాల యొక్క ఫ్యాక్టరీలకు సంభందించిన గుర్తు తెలియని ఏజెంట్‌కు కిలో ఒక్కింటికి రూ.400/- చొప్పున అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ రైతుల లిఫ్ట్‌లు డ్యామేజీ చేయటంతో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆస్తులకు నష్టం కలిగించారు. వీరంతా కలసి మొత్తం సుమారు (5) క్వింటళ్ల కాపర్ వైర్ ను దొంగతనం చేసినారు. వీరి అరెస్ట్ లో కీలకంగా వ్యవహరించిన మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఐడి పార్టీ సిబ్బంది రామారావు, కొండలు, అదే విధంగా సూర్యాపేట సిసిఎస్ ఎస్ఐ సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# స్థానిక సమస్యల పై సిపిఎం పోరుబాట

మునగాల మేజర్ న్యూస్ :-మునగాల మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం భాగంగా ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరిగినది. ఈ సర్వేలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా పాల్గొన్నారు.మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములుమాట్లాడుతూ స్థానిక సమస్యల భాగంగా నిజమైన లబ్ధిదారులకువృద్ధాప్య వితంతువు పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని. గ్రామంలో పారిశుద్ధ్యం లోపంతో దోమల బెడద ఉందని వాటి ద్వారా డెంగు విష జ్వరాలు వస్తున్నాయని మరియు ఎస్సార్ ఎస్పి కాలువలు మరమత్ చేపించి చివరి భూముల వరకు నీరు అందించాలని.కాలువల పై లస్కర్ అని ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎస్సీ కాలనీలో వర్షం వస్తే ఇండ్లలోనే నీరు చేరుతున్నది కావున డ్రైనేజీ ఏర్పాటు చేసి ఆ వాటర్ ని నిలవ ఉండకుండా డ్రైనేజీలుకల్వర్టు కట్టాలని తెలిపారు. గ్రామంలో పిచ్చి చెట్లను తొలగించాలని తెలిపారు.వెంటనే అధికారులు స్పందించి పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న. వెంపటిబ్రహ్మం. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ. శాఖ కార్యదర్శిలు. భూతం వెంకన్న. దైద సైదులు డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు దాసరి గురవయ్య కార్యదర్శి స్టాలిన్ పార్టీ సభ్యులు. వెంపటి పరశు రాములు షేక్ ఖాదర్ కోడి వెంకన్న అమరగాని కనకయ్య వెంపటి లక్ష్మయ్య సీమ పరశురాములు వెంపటి వెంకన్న మహిళా సభ్యురాలు వెంపటి మైసమ్మ కాగితాల నాగమణి దైద జ్యోతి. పార్టీ సభ్యులుపాల్గొన్నారు.

# గ్రామంలోని సమస్యలపై ఇంటింటి సర్వే

మునగాల, మేజర్‌న్యూస్ :మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ పిలుపు మేరకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో వివిధ రకాల సమస్యలు ఇంటింటికి తిరిగి ప్రజలను గ్రామంలోని సమస్యలను, ఇందిరమ్మ ఇండ్లు,రేషనకార్డులు,డ్రైనేజీ కాలువలు అన్ని రకాలపింఛన్లు తదితర సమస్యలపై ఒక నివేదికను సంబంధిత అధికారులకు తెలియజేసి కలెక్టర్ స్థాయిలో ప్రభుత్వానికి పంపించి పరిష్కరించాలని కోరుతూ సర్వే చేస్తున్నామని సిపిఎం శాఖ కార్యదర్శి, మండల కమిటీసభ్యులు నందిగామ,సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖ లింగయ్య,మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు,ములకలపల్లి నాగరాజు, ములకలపల్లి సైదులు, వీరబోయిన లింగయ్య, పల్లె పంగు లచ్చయ్య మహిళలు ములకలపల్లి ఉమ, వట్టెపు ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా

మునగాల, మేజర్‌న్యూస్ :కాలేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు వేసిన పిసి గోష్ కమిటీ 16 నెలలు విచారణ జరిపి 665 పేజీల నివేదికను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్ధరాత్రి వరకు అసెంబ్లీని నడిపి కాళేశ్వరం పై విచారణను సిబిఐకు అప్పగించడం పై వ్యతిరేకిస్తూ మునగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ఒకటే అని కాలేశ్వరం పై విచారణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిఐకు అప్పజెప్పి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ప్రభుత్వానికి తాకట్టు పెడుతుందని, కాలేశ్వరం మూసివేసి గోదావరి నీటిని బుణకచర్లకు మళ్లించాలని కుట్ర జరుగుతుందని, కాలేశ్వరం నీటిని కోదాడ నియోజకవర్గం కు తీసుకువచ్చిన ఘనత నాటి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలును మభ్యపెట్టడం కోసం ఇలాంటి కుట్రలు చేస్తున్న రేవంత్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎండగట్టాలన్నారు. పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ కాలేశ్వరంపై విచారణను సిబిఐ కు పంపడం చాలా దురదృష్టకరమని, ఈ రేవంత్ ప్రభుత్వం కెసిఆర్ పై అనేక అభియోగాలు మోపి బదనం చేయాలని చూస్తున్నారని, అసెంబ్లీలో ఓవైసీ అడిగినట్లుగా కాలేశ్వరం పై నిజాలు చెప్పాలని అది లేకుండా సీబీఐకు పంపడం సరైనది కాదని రేవంత్ రెడ్డి ని అడిగారనీ, మొదట నిజాలు ప్రజలకు తెలపాలని ఆయన అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోగరు సీతారాములు, కోలా ఉపేందర్, ఎల్పి రామయ్య, వేట శివాజీ, వల్లోజు నరసింహారావు, చీకటి శ్రీను, ఎస్ కే సైదా మరియు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి నిత్యారాధనలు జరిగాయి. కొండ పై విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వహించారు. సింధూరం వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో ఆంజనేయ స్వా మిని అలంకరించి సహస్ర నామ పఠణాలతో నాగవల్లిదలార్చన నిర్వహించారు..ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

# ట్రైబల్ స్కూల్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ దయానంద్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని అన్నారం ఎక్స్ రోడ్డు వద్ద గల గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను స్థానిక తహసీల్దార్ దయానంద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 603 విద్యార్థినీలు గల ఈ పాఠశాలలో కళాశాలలో ప్రేయర్‌కు అందని ఉపాధ్యాయులను ప్రశ్నించి ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి పాఠశాల ప్రేయర్ టైంలో అందరు ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. హాజరుకాని ఉపాధ్యాయుల మీద సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 603 విద్యార్థులు గల ఈ పాఠశాలలో 26 మంది ఉపాధ్యాయులు గలరు. విద్యార్థీనీలను వారికున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంటలను పరిశీలించారు. విద్యార్థినీలకు టాయిలెట్స్ సమస్య ఉన్నవని తెలుసుకోని సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : జడ్చర్ల-కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను మార్క్ పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు...భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ... ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ పౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు.. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలోవీధి కుక్కలు నియంత్రణ పై పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు రాబిస్ వ్యాధి, రాబిస్ వ్యాక్సినేషన్ మీద అవగాహన, కుక్కలు దాడి చేసినప్పుడు తమను తాము ఎలా కాపాడుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెటర్నరీ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ , ఏడి శంకర్రావు , వెంకట్ రెడ్డి , స్కూల్ హెడ్మాస్టర్ విజయ కుమారి , వెంకటరమణ , శ్వేత, రవి పాల్గొన్నారు.

# ప్రసాద్ మృతి వ్యక్తిగతంగా తీరనిలోటు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ మృతి వ్యక్తిగతంగా నాకు తీరనిలోటు అని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ అనారోగ్య కార ణాలతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. కొత్తగూడెం గ్రామ అభివృద్ధికి ప్రసాద్ నిరంతరం శ్రమించారని అన్నారు. వారి కుటుంబానికి అన్ని వేళగా అండగా ఉంటానని తెలిపారు.

# మట్టి గణపతి... మహాగణపతి

## మహిళలు"మట్టి గాజులు" ధరించి

## నేటి తరానికి ఆదర్శంగా

## పర్యావరణ పరిరక్షతో నవరాత్రులు





నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నవరాత్రులు నిర్వహిస్తూ నలగొండ జిల్లా కేంద్రంలోని వసుంధర కాలనీకి చెందిన "మట్టి గణపతి మహాగణపతి" ఉత్సవ కమిటీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పంచుతూ,మట్టి విగ్రహంతో సాంప్రదాయ పద్ధతిలో నవరాత్రులను జరుపుకుంటున్నారు. సామూహికంగా నిత్య పూజలు అలంకరణలు సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణలో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. మట్టి గాజులు ధరించి మంగళ గౌరీ పూజ, కుంకుమార్చన, ఐక్యమత్యంతో కలిసి మెలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ కాలనీవాసులకే కాకుండా చుట్టుపక్కల కాలనీ వాళ్ళకి సుమారు 15 వందల మందికి అన్నదాన వితరణను ఇదే కాలానికి చెందిన దంపతులు నిమ్మచెట్టి లింగయ్య మంగమ్మలు చేపడుతున్నారు. గణపతి లడ్డూను బంగారంగా భావించి, ఇంటింటికి పంపిణీ చేస్తారు. ఈ లడ్డుకు ఓ ప్రత్యేకత ఉంది.మట్టి గణపతి మహాగణపతి నవరాత్రుల్లో భాగంగా (వినాయక చవితి)పండుగ సందర్భంగా మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా,పవిత్రమైన,ఆధ్యాత్మిక ప్రయోజనాలను అందిస్తుందని పర్యావరణ సామాజిక సేవకులు అంటున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా ప్రకృతిని రక్షించుకోవచ్చని, వినాయకుడి ఆశీర్వాదం పొందవచ్చని ఈ నినాదం సూచిస్తుంది. పర్యావరణ పరిరక్షణ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీరు కలుషితమవుతుంది. మట్టి విగ్రహాలు వాడి, నిమజ్జనం చేస్తే పర్యావరణానికి హాని ఉండదు. మట్టి గణపతిని పూజించడం పురాణాల ప్రకారం ఎన్నో యుగాల ఫలితాలనిస్తుంది. మట్టి విగ్రహాలు సానుకూల శక్తిని కలిగి ఉంటాయి.

***ప్రకృతితో అనుబంధం..***

వినాయకుడు ప్రకృతి శక్తులకు ప్రతీక.మట్టి విగ్రహాలను పూజించడం ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని తెలియజేస్తుంది.

ఆరోగ్యకరమైన పద్ధతి...

మట్టి విగ్రహాల తయారీలో వాడే పదార్థాలు పర్యావరణానికి హానికరం కాదని, అందుకే వీటిని "విత్తన గణపతి"పిలుస్తారు.

ఈ ప్రకృతికి అనుగుణంగా, పర్యావరణాన్ని కాపాడుతూ పండుగనుజరుపుకోవాలని కోరుతూ నిర్వహిస్తూ వసుంధర కాలనీవాసులు ఆదర్శంగా నిలుస్తున్నారు.గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారుడు, పూజారి,దేవులపల్లి పాండురంగ శర్మ ప్రతినిత్యం భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు నేర్లకంటి సుధాకర్ వసంత, ఆలకుంట్ల సైదులు,బొడ్డుపల్లి శ్రీను,జెర్రీపోతుల రాజశేఖర్,పల్ల అంజయ్య మర్రి కృష్ణ ,కొండ సైదులు గౌడ్ సంపత్ కుమార్, కొత్తపల్లి వెంకన్న చారి,సభావాత్ మోహన్ లాల్ తదితరులు నవరాత్రులను చేపడుతున్నారు.

# ఘర్షణకు దారి తీస్తున్న వాటర్ ఫిల్టర్

మర్రిగూడ, మేజర్‌న్యూస్: మండలంలోని లెంకలపల్లి గ్రామంలో గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2017లో సొంత నిధులతో లెంకలపల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్ను నిర్మించారు. అప్పటినుండి మేతరి రాములు మైంటైన్ చేసే విధంగా గ్రామపంచాయతీ తీర్మానించినట్లు శంకర్ తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం కొందరు గొడవ పడి వాటర్ ఫిల్టర్ కు నీకేంటి సంబంధం అని ఫిల్టర్ కు తాళం వేసి వెళ్లినట్లు ఆయన ఆరోపించారు. దీనిపై తగిన న్యాయం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# పట్టుదలతో చదివి 10 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

## కొమరబండ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు. మంగళవారం కోదాడ మండలం కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి లో జరుగుతున్న ఫిజిక్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. భవిష్యత్‌లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చుదువు కుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు. కలెక్టరేట్ ఆర్డిఓ సూర్యనారాయణ తాసిల్దార్ వాజీదు కమిషనర్ రమాదేవి తదితరులు ఉన్నారు.

# మోటకొండూర్‌లో బిఆర్ఎస్ ధర్నా

మోటకొండూర్, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు కాళేశ్వరం అన్నారు. దీనిని దెబ్బతీయాలని రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నడాన్ని ప్రజలు క్షమించరని మాజీ ప్రజాప్రతినిధులు శ్రీకర్ రెడ్డి, పైళ్ల వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పన్నాల అంజిరెడ్డి, బీస కృష్ణంరాజు, పైళ్ళ సత్యనారాయణ రెడ్డి, బొట్ల యాదయ్య, ఎగ్గిడి కృష్ణ, సీస బాలరాజు, సిరబోయిన నర్సింగ్ యాదవ్, బాల్ద లింగం, నల్ల జహంగీర్ పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21న చండీఘడ్ రాష్ట్రంలో సిపిఐ జాతీయ మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ మహాసభలో పార్టీ కీలక నిర్ణయాలు ఉంటుందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా కోసం రైతులు సహకార సంఘాల ఎదుట ఆందోళన చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అవసరమైన యూరియాను పూర్తిస్థాయిలో అందచేయాలని డిమాండ్ చేశారు. యూరియాను సరఫరా చేయడంలో మోదీ ప్రభుత్వం తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నార. సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను అందచేసి ఆదుకోవాలన్నారు. పేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనలను ఎత్తివేయాలన్నారు. అర్హత కలిగిన పేదలందరికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు అందచేయాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ఆదుకోవాలన్నారు. ఎకరానికి 25 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా భారీ వర్షాలతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు,జక్కుల రమణ పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ప్రసాద్ మృతి బాధాకరం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ మృతి బాధాకరమని, బిఆర్ఎస్‌కు తీరనిలోటు అన్నారు. బిఆర్ఎస్ ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్, కడియం వెంకటరెడ్డి, కెఎల్ఎన్‌రెడ్డి, వీరంరెడ్డి శంభిరెడ్డి, గుత్తికొండ ప్రమీలవెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కీత జ్యోతిరామారావు, శ్రీహరి, రామ్‌సైదులు, పార్ధసారథి, మాజీ ఎంపిటిసి శోభన్‌బాబు, నట్టె సైదయ్య, నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగానికి బాధలు తప్పడం లేదు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన రైతాంగానికి బాధలు తప్పడం లేదని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడిన రైతుల బాధలను చూసి మాట్లాడారు. యూరియా విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దోబుచలాడుతున్నాయి అన్నారు. యూరియాను సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రైతాంగం తగిన బుద్ధి చెప్పాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లెపంగు నాగరాజు, రాంరెడ్డి,ఇంజమూరి శంకర్,పగిడి ప్రభాకర్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం 93వ రోజుకు చేరుకుంది. మున్సి పాలిటి పరిధిలో 9,10 వార్డులలో తడి,పొడి చెత్తపై , ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీ విధానంపై గురించి మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి ఆయా వార్డుల ప్రజలకు అవగాహన కల్పించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా వార్డులలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ పోలింగ్ కేంద్రాల వివరాల ప్రచురణ

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామపంచాయతీల వారీగా ఫైనల్ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల వివరాలను మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిడివో మాతంగి రమేష్ ప్రచురించడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని ఎవరు వ్యతిరేకించిన ఉపేక్షించేది లేదు అనడానికి

# కవిత సస్పెండ్ నిదర్శనం

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు

బీబీనగర్,మేజర్,న్యూస్ః గత మూడు నెలల నుండి సొంత ఇంటి మనిషే పార్టీని కించపరుస్తూ పార్టీకి నష్టం కలిగే విధంగా పార్టీ పెద్దలను,సీనియర్ నాయకులను కించపరుస్తూ వ్యతిరేకంగా నడుస్తున్న ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీని కించపరిచి అనుచిత వాఖ్యలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు అనడానికి కవిత సస్పెండే నిదర్శమని మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు అన్నారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ తర్వాతనే రాజకీయ పార్టీ కేసీఆర్ అంటేనే తెలంగాణ తెలంగాణ అంటే కేసీఆర్ అనే విధంగా ప్రజల గుండెల్లో నాటుకపోయిన బీఆర్ఎస్ పార్టీకి కూతురు తండ్రి అడుగు జాడలో నడువాల్సింది పోయి స్వప్రయోనాల కోసం బీజేపీ,కాంగ్రెస్ పార్టీ పెద్దలు పన్నిన పన్నాగంలో చిక్కుకొని బీఆర్ఎస్ అప్రతిష్ట పాలు చేయాలని పార్టీ కోసం ఆహర్నిషలు పని చేసిన పెద్దలను అవమానిస్తూ చేసే వాఖ్యలు సరికాదని వారు అన్నారు.కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారని తెలిపారు.తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికై సిద్దపడ్డారు,నేడు పార్టీ కోసం కన్న కూతురును కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.

సూర్య



# వినాయక నిమజ్జన ప్రాంతంను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వినాయక నిమజ్జనం సమయంలో భక్తులు రూల్స్ పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. భువనగిరి పట్టణ శివారులోని పెద్ద చెరువు వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కు చెప్పారు. చెరువులో నీటిమట్టం పెరిగిన క్రమంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని భారీ కేడింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు వద్ద క్రేన్లు, లైటింగ్, శానిటేషన్, తాగునీరు, వైద్య సదుపాయాలు, టాయిలెట్లు అన్ని సిద్ధం చేస్తున్నామని అధికారులు తెలిపారు. పోలీసు, ట్రాఫిక్, రెవిన్యూ, మత్య శాఖ, అగ్నిమాపక శాఖ సంబంధిత అధికారులు వారికి కేటాయించిన విధుల్లో సమర్థవంతంగా పాల్గొనాలని చెప్పారు. నిమజ్జనానికి విగ్రహాలను తీసుకొచ్చే సమయంలో ప్రజలు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**నల్గొండ జిల్లా బ్యూరో**



వినాయక నిమజ్జన ప్రాంతం వల్లభరావు చెరువును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్. చెరువును పరిశీలించారు. జిల్లాలో రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిమజ్జన ప్రాంతానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, భారీ కేడింగ్, క్రేన్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా ఏర్పాట్ల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిమజ్జన ప్రాంతాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ఏవైన అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే స్పందించడానికి గజ ఈతగాళ్ళను అందు బాటులో ఉన్న ట్లు వివరించారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగ కుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అదేవిధంగా అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావ రణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నందుకు అందరు సహకరించాలని కోరారు.

### కోదాడ నియోజకవర్గంలో

# ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేస్తాం

**5000 ఎకరాలకు నిరందించేందుకు రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్‌కు శంకుస్థాపన**

**నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండేందుకే ఐదు కోట్లతో అన్ని వసతులతో కొత్త భవనం**

**మోతే మండలంలో 45 వేలఎకరాలకు లిఫ్టు ద్వారా సాగునీరు అందిస్తాం**

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు నీరు అందించి సస్యశ్యామలం చేయడమే మంత్రిగా నేను నియోజకవర్గ ఎమ్మెల్యేగా పద్మావతి రెడ్డి లక్ష్యమని, అందుకే నీటిపారుదల శాఖ అధికారులకు మౌళిక సదుపాయాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఐదు కోట్లతో నాలుగు అంతస్థల్లో కొత్త అంగులతో నూతన కార్యాలయం నిర్మిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో 54.03 కోట్ల రూపాయలతో అనంతగిరి మండలంలోని రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయం డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంతస్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని గుత్తేదారులను, అధికారులను ఆదేశించారు .గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పంప్ హౌస్, పైపులు, భవనం శిథిలావస్థకు చేరాయని, అదే విధంగా గత ఆగస్టు 31, సెప్టెంబర్ 2 న పాలేరు వాగు నుండి వచ్చిన భారీ వరదలకు పూర్తిగా మునిగిపోయి సామాగ్రి పనిచేయకుండా పోయిందని, అందువల్ల భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54. 03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జగూడంతండాలో 496 ఎకరాలు,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో (3219 ఎకరాలు) అలాగే కోదాడ మండలంలోని (1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు, తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండ గూడెంలో 481 ఎకరాలు, మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో మోతే మండలంలో సాగునీరు అందించేందుకు త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి 45,000 ఎకరాలకు సాగునీరు అందిస్తా మని దానికి ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారి సి.ఈ రమేష్ బాబుని ఆదేశించారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఖరీఫ్, రబీ ఏ సీజన్ అయినా నేటి వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా కళకళలాడటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే.నరసింహ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, ఇరిగేషన్ సిఈ రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, ఆర్డీవో సూర్యనారా యణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, నియోజక వర్గం నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో అవసరం

**డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ**





భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువులో రాణించాలంటే పౌష్టికా హారం ఎంతో అవసరం అని ప్రముఖ వైద్యులు సంఘ సేవకులు కస్తూరి లక్ష్మీనారా యణ అన్నారు. మంగళవారం భువనగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీచ్ మొహల్లలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగి జావ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీఈవో కే.సత్యనారాయణ ప్రారంభించగా ట్రస్ట్ కోఆర్డినేటర్ ధనుంజయ, భువనగిరి మండల విద్యాధి కారి నాగవర్ధన్ రెడ్డి, కస్తూరి హాస్పిటల్ అధిపతి డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ విద్యార్థులకు రాగి జావ తీసుకోవడానికి ఉచితంగా స్టీలు గ్లాసుల పంపిణీ చేశారు. అనంతరం డీఈవో సత్యనారాయణ వంట కార్మికురాలు లక్ష్మికి సన్మానం చేశారు.